

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

సంపుటి: 04 సంచిక: 34 శనివారం, అక్టోబర్ 10, 2026 వెల: రూ.4.00

# ఆ ప్రసాద్ అమ్మిండు.. ఈ ప్రసాద్ కొన్నాడు..?

శ్రీ శ్రీనివాస కిడ్నీ సెంటర్‌లో అసలేం జరుగుతోంది?
ఫైర్ సేఫ్టీ ఎక్కడ..?
ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?
గతంలో అనుమతులు లేవంటూ ఆరోపణలు.. ఆరోగ్యశ్రీ అనుమతి ఎలా వచ్చింది?
ఉత్సవ విగ్రహంగా మారిన హనుమకొండ జిల్లా వైద్యాధికారి?




**మన దునియా,హనుమకొండ జిల్లా:అక్టోబర్ 09**

హనుమకొండలోని శ్రీ శ్రీనివాస కిడ్నీ సెంటర్ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. ఆసుపత్రికి సంబంధించిన అనుమతులు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యశ్రీ అనుమతి వంటి అంశాలపై పలు సందేహాలు తలెత్తుతున్నాయి. గతంలో అవసరమైన అనుమతులు లేవని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ప్రస్తుతం ఆసుపత్రి ఏయే అనుమతులతో కొనసాగుతోంది? ఆరోగ్యశ్రీ సేవలకు అనుమతి ఎలా లభించింది? అనే సందేహాలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**ఆ ప్రసాద్ అమ్మిండు.. ఈ ప్రసాద్ కొన్నాడా?**

ఆసుపత్రి నిర్వహణ, యాజమాన్య మార్పులు, సంబంధిత అనుమతుల విషయంలో స్పష్టత ఉందా? ఒకరి నుంచి మరొకరికి నిర్వహణ బాధ్యతలు మారినట్లయితే, కొత్త యాజమాన్యం పేరుతో అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఆసుపత్రి రికార్డులు, అనుమతి పత్రాలను అధికారులు పరిశీలించారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**ఫైర్ సేఫ్టీ ఎక్కడ?**

ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కీలకం. ముఖ్యంగా కిడ్నీ రోగులకు చికిత్స అందించే కేంద్రంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే రోగులను సురక్షితంగా బయటకు తరలించే ఏర్పాట్లు ఉన్నాయా? అగ్నిమాపక శాఖకు సంబంధించిన వర్తించే నిబంధనలు, అనుమతులు పాటిస్తున్నారా? అగ్నిమాపక పరికరాలు, అత్యవసర మార్గాలు అందుబాటులో ఉన్నాయా? అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాల్సి ఉంది.

**ఆరోగ్యశ్రీ అనుమతి ఎలా వచ్చింది?**

గతంలో ఆసుపత్రికి అవసరమైన అనుమతులు లేవనే ఆరోపణలు ఉన్నప్పుడు, ఆరోగ్యశ్రీ సేవలకు అనుమతి ఏ ప్రాతిపదికన మంజూరైంది? అనుమతి ఇచ్చే ముందు ఆసుపత్రి వసతులు, వైద్య సదుపాయాలు, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించారా? ప్రస్తుతం ఆ అనుమతులు చెల్లుబాటులో ఉన్నాయా? అన్న వివరాలను సంబంధిత శాఖ వెల్లడించాల్సి ఉంది.

మిగతా 2లో

# సర్ పై బీఆర్ఎస్ మౌనం..

## బీజేపీతో లోపాయికారి ఒప్పందమంటూ మహేశ్ ఫైర్

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**

బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ా×= ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ-ఫార్ములా కేసులో అరెస్ట్ చేస్తారని, కాళేశ్వరం కేసులో సీబీఐ అరెస్ట్ చేస్తుందని భయమా అని ప్రశ్నించారు. ఉండటానికి ఇల్లు లేదన్న కేటీఆర్‌కు ఫైవ్‌స్టార్ హోటల్స్ ఎలా వచ్చాయని.. ఆయనకు ఇన్ని వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని నిలదీశారు. ా×= ప్రక్రియపై దేశ వ్యాప్తంగా బీజేపీ, మిత్ర పక్షాలు తప్ప అన్ని పార్టీలు రోడ్డెక్కాయన్నారు.

మిగతా 2లో



# రేవంతన్నా.. కరెంటు ఇయ్యే నీ బాంచన్..!

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**

పొలంలో పంట పండించాలంటే నీరు కావాలి.. ఆ నీటిని అందించాలంటే విద్యుత్ కావాలి. కానీ కరెంటు సరఫరాలో అంతరాయాలు ఎదురైతే అన్నదాత పరిస్థితి ఏమిటి? కష్టపడి సాగు చేసిన పంటకు నీరు అందకపోతే రైతు గుండె ఎంతగా తల్లడిల్లుతుందో చెప్పడానికి ఈ రైతన్న ఆవేదనే నిదర్శనం."రేవంతన్నా.. కరెంటు ఇయ్యే నీ బాంచన్..!"విద్యుత్ కోసం ఎదురుచూస్తూ కన్నీళ్లు పెట్టుకున్న రైతన్న ఆవేదన అందరినీ ఆలోచింపజేస్తోంది. పొలానికి నీరు అందక పంట దెబ్బతింటే పెట్టిన పెట్టుబడి ఎలా తిరిగి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు కోసం అప్పులు చేసి, పంటపై ఆశలు పెట్టుకున్న అన్నదాతకు విద్యుత్ సమస్యలు మరింత భారంగా మారుతున్నాయనే ఆవేదన వ్యక్తమవుతోంది.ప్రకటనలు ఒకవైపు.. క్షేత్రస్థాయిలో సమస్యలు మరోవైపు!వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉంది. సరఫరాలో అంతరాయాలు ఎదురవుతున్న ప్రాంతాల్లో అధికారులు పరిస్థితిని పరిశీలించి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. రైతులకు ఎప్పుడు, ఎంతసేపు విద్యుత్ సరఫరా అవుతోంది? అంతరాయాలకు కారణాలేమిటి? అనే అంశాలపై స్పష్టత రావాలి.అన్నదాత కన్నీళ్లకు పరిష్కారం ఎప్పుడు?రైతు కష్టాన్ని గుర్తించి విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించాలి.

కన్నీళ్లు పెట్టుకున్న రైతన్న..!
కరెంటు కోసం అన్నదాత ఆవేదన
విద్యుత్ సరఫరా కోసం
పొలం వద్ద పడిగాపులు
పంటలు ఎండిపోతే మా పరిస్థితి
ఏంటి? రైతన్న కన్నీళ్లకు
బాధ్యులెవరు?






పంటలు దెబ్బతినకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలి. రైతన్నకు భరోసా ఇచ్చేలా సంబంధిత అధికారులు స్పందించాలని అన్నదాతలు కోరుతున్నారు. రైతు కన్నీరు పెట్టుకునే పరిస్థితి ఎందుకు రావాలి?అన్నదాతకు కావాల్సింది హామీలు మాత్రమే కాదు.. పంటను కాపాడుకునేలా నాణ్యమైన విద్యుత్ సరఫరా. రైతన్న ఆవేదనపై ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలి.

# జి.ఓ. 59 దరఖాస్తుదారులకు శుభవార్త

**500 చదరపు గజాల లోపు పెండింగ్ దరఖాస్తులకు నెల రోజుల్లో పరిష్కారం**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**22ఎ పై శరవేగంగా ముఖ్యమంత్రి గారి హామీలు అమలు**

**ఇప్పటివరకు ఏడు ఉత్తర్వులు జారీ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**

హైదరాబాద్: గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత నెల 16వ తేదీన 22ఎ సమస్యలను పరిష్కారిస్తామని రాష్ట్ర శాసనసభలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ఈరోజు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటుతో కలుపుకుంటే ఆరు ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందని తాజాగా జి.ఓ. ఎంఎస్. నెం.59 కింద 500 చదరపు గజాలు, అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ కోసం వచ్చిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు గతంలో జారీ చేసిన జీవో నెంబర్లు 14, 22, 29, 41 అనుగుణంగా మెమో నెంబర్ .48030ను జారీ చేశామని తెలిపారు.

దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు వెల్లడించారు. జీవో 59 పరిధిలోని ఆస్తుల విషయంలో అసలు భూమి రికార్డులు, లబ్దిదారుల అర్హత, క్రమబద్ధీకరించాల్సిన విస్తీర్ణం తదితర అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. శుక్రవారం నాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో మంత్రి గారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో 59 జీవోను అనుసరించి కొన్ని అక్రమాలు జరిగాయని తమ దృష్టికి రావడంతో జీవో అమలును నిలిపివేయడం జరిగిందని అలాంటి తప్పులు పునరావృతం కాకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించబడిన కన్వేయన్స్ డీడ్స్ ల జారీ అయిన కేసులను కూడా సమగ్రంగా పరిశీలించాలన్నారు.

శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. గతంలో జి.ఓ. 59 కింద క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అనేక కారణాలతో వాటిని సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచారని దీంతో చిన్నచిన్న ఇళ్ల స్థలాలు, ఆస్తులకు సంబంధించిన సమస్యలతో సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. న్యాయస్థానాల పరిధిలో ఉన్న దరఖాస్తులు, వివాదాస్పద అంశాల విషయంలో సంబంధిత కోర్టులు ఇచ్చే ఆదేశాలకు లోబడి మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.



### 22-ఎ సమస్యలకు వరుస పరిష్కారాలు

గత నెల 16వ తేదీన శాసనసభ వేదికగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 22-ఎ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలకు అనుగుణంగా సహచర మంత్రులతో చర్చించి 22ఎ తో ముడిపడి ఉన్న 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభ లో ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఎ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశాం. ఆ తర్వాత జి.ఓ 118 మరియు జి.ఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలను జారీ చేశాం. 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ, డిటిసిపి, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇవ్వడం, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారం , నాలా ప్రక్రియ పూర్తికాని పట్టాభూముల సమస్యకు పరిష్కారం, తాజాగా 59జీవో అమలు దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్, స్టాంప్స్ డ రిజిస్ట్రేషన్స్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# సర్ పై బీఆర్ఎస్ మౌనం..

## బీజేపీతో లోపాయికారి ఒప్పందమంటూ మహేశ్ ఫైర్

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**




బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ూ×= ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ-ఫార్ములా కేసులో అరెస్ట్ చేస్తారని, కాళేశ్వరం కేసులో సీబీఐ అరెస్ట్ చేస్తుందని భయమా అని ప్రశ్నించారు. ఉండటానికి ఇల్లు లేదన్న కేటీఆర్‌కు ఫైవ్‌స్టార్ హోటల్స్ ఎలా వచ్చాయని.. ఆయనకు ఇన్ని వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని నిలదీశారు. ూ×= ప్రక్రియపై దేశ వ్యాప్తంగా బీజేపీ, మిత్ర పక్షాలు తప్ప అన్ని పార్టీలు రోడ్డెక్కాయన్నారు.

### జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన

'సర్'లో దళితుల, మైనారిటీ, గిరిజనుల ఓట్లు తొలగిస్తున్నారని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో రోహింగ్యాల పేరుతో మమత బెనర్జీని, బిహార్‌లో ఆర్జేడీని గెలవకుండా ఆపారన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన ర్యాలీలు కొనసాగుతాయని మహేశ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలనుకుంటే 2009లోనే అయ్యేవారని తెలిపారు. శాశ్వతంగా అధికారంలో ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను తొలగించారని.. జ్ఞానేశ్వర్ కుమార్ లాంటి తొత్తులను సీఈసీగా పెట్టుకుందని బీజేపీపై విరుచుకుపడ్డారు.

### ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఫైర్

నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వాస్తవాలు తెలుసుకోవాలని హితవుపలికారు. ప్రకాశ్ రాజ్ మాట్లాడే దాంట్లో నిజం లేదన్నారు. ూ×= అంశంలో మొదట స్పందించింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. అర్హుల ఓట్లు కాపాడటమే తమ లక్ష్యమన్నారు. ప్రకాశ్ రాజ్ అంటే గౌరవం ఉందని.. సామాజిక అంశాలపై ఆయన స్పందిస్తారని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా ఓట్లు కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు..

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంపై సీఎం రేవంత్ యాక్షన్ ప్లాన్.. 12న మంత్రులతో కీలక భేటీ

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**



ఎల్‌నినో పరిస్థితులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్? పెట్టారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై సీఎం అక్టోబర్ 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కేంద్రాన్ని కోరింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించే అవకాశం ఉంది..

# తెలంగాణలో 95 లక్షల ఓట్ల తొలగింపు వార్త అవాస్తవం: ఎన్నికల ప్రధానాధికారి

**మన దునియా,హైదరాబాద్, అక్టోబర్ 09**

తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 73,39,235 మంది ఓటర్లను మాత్రమే ఏఎస్‌డీడీ కేటగిరీలో గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 92,88,187 నోటీసులు జారీ చేశామని చెప్పారు. 92,23,486 మంది ఓటర్లకు నోటీసులు అందగా.. ఇంకా 64,701 నోటీసులను పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు నోటీసులు అందుకున్న వారిని 82,11,205 మంది విచారణలు పూర్తి అయినట్లు ఎస్ఈసీ తెలిపారు. తుది ఓటర్ల జాబితాలో చోటు కల్పించేందుకు 74,62,851 మందిని అర్హులుగా గుర్తించామని.. అనర్హులుగా గుర్తించిన ఓటర్లు 12,969 మంది మాత్రమే అని తెలిపారు. మరో 18,12,367 మంది ఓటర్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. 2026, నవంబర్ 5 లోపు మిగిలిన నోటీసులపై నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ఓటర్ల జాబితాపై వచ్చిన వార్త వాస్తవాలకు దూరంగా ఉందన్న తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి పేర్కొన్నారు..




# దసరా పండుగ ఎఫెక్ట్..ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ

**మన దునియా హైదరాబాద్ అక్టోబర్ 09**



దసరా పండుగ సెలవులు ప్రారంభం కావడంతో హైదరాబాద్‌లోని ప్రధాన బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. తెలంగాణలో పాఠశాలలకు శనివారం నుంచి దసరా సెలవులు ప్రకటించడంతో, శుక్రవారం సాయంత్రం నుంచే సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య ఒక్కసారిగా పెరిగింది.నగరంలోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) ప్రయాణికులతో రద్దీగా మారగా, కుటుంబ సభ్యులు మరియు విద్యార్థులతో బస్టాండ్ల ప్రాంగణాలన్నీ సందడిగా కనిపిస్తున్నాయి.

### టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు మరియు ఛార్జీల వివరాలు

పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికుల సౌకర్యార్థం అక్టోబర్ 18వ తేదీ వరకు మొత్తం 7,000 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక సర్వీసుల్లో అత్యధికంగా కరీంనగర్ జోన్ నుంచి 3,533 బస్సులు నడుస్తుండగా, హైదరాబాద్ జోన్ నుంచి 2,155, గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 బస్సులు అందుబాటులో ఉన్నాయి. నగరంలోని ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ఉప్పల్, ఆరాంఘర్, ఎల్బీ నగర్ క్రాస్‌రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి వంటి కీలక ప్రాంతాల నుంచి కూడా ఈ ప్రత్యేక సర్వీసులు నడుస్తున్నాయి.అయితే, ఈ ప్రత్యేక బస్సు సర్వీసుల్లో ఛార్జీలను 1.5 రెట్లు (50 శాతం అదనంగా) పెంచినట్లు టీజీఎస్ఆర్టీసీ వె వెల్లడించింది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే అక్టోబర్ 9, 10, 16, 17 తేదీలతో పాటు, తిరుగు ప్రయాణ రద్దీ ఉండే అక్టోబర్ 25, 26 తేదీల్లో ఈ పెంచిన ఛార్జీలు వర్తిస్తాయి. సాధారణ బస్సు సర్వీసుల్లో ఛార్జీలలో ఎలాంటి మార్పు లేదని, 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం యథావిధిగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

### ప్రయాణికుల వసతులు మరియు ముందస్తు ఏర్పాట్లు

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన బస్టాండ్లలో తాత్కాలిక షెల్టర్లు, తాగునీటి సౌకర్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, మొబైల్ టాయిలెట్లను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. సెలవుల అనంతరం తిరుగు ప్రయాణ రద్దీని కూడా దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాల్లో అవసరాన్ని బట్టి అదనపు బస్సులను నడుపుతామని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ యాజమాన్యం హామీ ఇచ్చింది.

# ఆ ప్రసాద్ అమ్మిండు.. ఈ ప్రసాద్ కొన్నాడు..?

### జిల్లా వైద్యాధికారి పాత్ర ఏమిటి?

ఆసుపత్రులపై పర్యవేక్షణ, తనిఖీలు, నిబంధనల అమలు విషయంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయం తీసుకున్న చర్యలపై ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ కేంద్రంపై గతంలో తనిఖీలు జరిగాయా? ఏవైనా లోపాలు గుర్తించారా? గుర్తిస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఫిర్యాదులు అందితే వాటిపై విచారణ జరిపారా? అనే అంశాలపై అధికారిక వివరణ అవసరం.

### ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

రోగుల భద్రతే ప్రధానంగా ఉండాలి. అనుమతులు, అగ్నిమాపక భద్రత, వైద్య సదుపాయాల విషయంలో ఎలాంటి లోపాలు ఉన్నాయో తక్షణమే పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆసుపత్రి యాజమాన్యం, ఆరోగ్యశ్రీ అధికారులు, జిల్లా వైద్యాధికారులు తమ తమ బాధ్యతలపై స్పష్టత ఇవ్వాలి.

### ప్రజలకు కావాల్సింది మాటలు కాదు.. స్పష్టత!

శ్రీ శ్రీనివాస కిడ్నీ సెంటర్‌కు సంబంధించిన అనుమతులు, ఫైర్ సేఫ్టీ, ఆరోగ్యశ్రీ గుర్తింపు, తనిఖీల వివరాలను బహిర్గతం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవాలెంత? అధికారుల పరిశీలనలో తేలేదేమిటి? అన్నది అధికారిక విచారణతోనే స్పష్టమవుతుంది.

# సుప్రీం కోర్టు తీర్పు - స్థానిక ఎన్నికలకు షెడ్యూల్..!!

**మన దునియా,న్యూఢిల్లీ:అక్టోబర్ 09**




ఎపీలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ కు ముహూర్తం ఫిక్స్ అయింది. సుప్రీం కోర్టులో బీసీ రిజర్వేషన్ల పైన నిర్ణయం వెలువడింది. హైకోర్టు తీర్పునే సుప్రీం సమర్థించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్ ను తిరస్కరించింది. ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో.. షెడ్యూల్ ప్రకటించేలా ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల పైన అంచనాలు సిద్దం అయినట్లు తెలుస్తోంది. దీంతో.. రాష్ట్రంలో ఎన్నికల సమరం మొదలు కానుంది.బీసీ రిజర్వేషన్ల పై సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పునే సమర్థించింది. 34 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు... రిజర్వేషన్లు 50 శాతం మించరాదని తేల్చి చెప్పింది. ఎన్నికల నిర్వహణ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైకోర్టు నిర్దేశించిన గడువు లోగా ఎన్నికలు నిర్వహించేలా సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. దీంతో...స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు సహచర మంత్రులకు సీఎం చంద్రబాబు సైతం స్పష్టం చేశారు. ఈ రోజు (శుక్రవారం) సాయంత్రం లేదా 12వ తేదీన నోటిఫికేషన్ రావడం ఖాయమని మంత్రివర్గ భేటీలోనే వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కూటమి ఐక్యతకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని ఆదేశించారు. పట్టణ స్థానిక సంస్థలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించే ఆలోచన ఉందన్నారు. కాగా, స్థానిక ఎన్నికల ప్రక్రియ నవంబరు నెలాఖరుకు ముగుస్తుందని తెలిపారు. దీంతో.. నవంబర్ ద్వితీయార్ధంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది.కాగా, ఇటు రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల పైన పూర్తి సమాయత్తం అవుతోంది. ఎన్నికల ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిస్థితులపై సమీక్షించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ దిశా నిర్దేశం చేసింది.

# రేపటి నుంచి బతుకమ్మ వేడుకలు.. రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఏర్పాట్లు

**తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా తొమ్మిది రోజుల పూల పండుగ**

**ఈ నెల 18న ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు**

**అమరవీరుల స్మారకం నుంచి భారీ ర్యాలీ, ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక ప్రదర్శనలు**

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ 'బతుకమ్మ' సంబరాలు రేపటి (పెత్తరామాస/ఎంగిలిపూల బతుకమ్మ) నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను పూర్తి చేసింది. తెలంగాణ ఆడపడుచులు తంగేడు, గునుగు, చామంతి, బంతి తదితర తీరొక్క పూలతో రంగురంగుల బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ సంప్రదాయ పాటలతో ఆడిపాడేందుకు సిద్ధమయ్యారు. గ్రామ గ్రామాన, పట్టణాల్లో పండుగ వాతావరణం ఉట్టిపడేలా అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, బారికేడ్లు, గజ ఈతగాళ్లతో పాటు మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీటీమ్స్, సీసీటీవీల నిఘాను ఏర్పాటు చేశారు.



RNI Number TELTEL/2023/85680
మన దునియా
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం



# చంద్రబాబు కష్టమంతా ప్రజలకోసమే ప్రత్తిపాటి



- జగన్ పాలనలో ప్రభుత్వ గొప్పలు.. ప్రజలకు అప్పులే మిగిలాయి.

- రాష్ట్రాభివృద్ధి, సంక్షేమాన్ని విమర్శించే వైసీపీనేతలు, పొరుగు రాష్ట్రాలకు వెళ్లిచూస్తే వాస్తవాలు బోధపడతాయి.

- లింగారావుపాలెంలో పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.

జగన్ పాలనలో ప్రభుత్వ గొప్పలు.. ప్రజలకు అప్పులే మిగిలాయని, మరోసారి వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే ప్రజల ఆస్తులు అన్యాక్రాంతమై.. రాష్ట్రం పరిస్థితి దారుణంగా తయారయ్యేదని, వయసుని, ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా నేడు చంద్రబాబు పడుతున్న కష్టమంతా ప్రజలకోసమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన యడ్లపాడు మండలం లింగారావుపాలెంలో పల్లెపండుగ 2.0, 3.0 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత స్థానిక బీసీ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన ప్రత్తిపాటి. అనంతరం ఎస్సీ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ పాడి రైతులకు రూ.3 లక్షల విలువైన సంగం డెయిరీ బోనస్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.



**అత్తెసరు సంక్షేమంతో.. జగన్ వేల కోట్లు కొల్లగొట్టాడు.**

జగన్ ఐదేళ్లు అత్తెసరు సంక్షేమాన్ని ప్రజలకు అందించి.. వేలకోట్లు కొల్లగొట్టాడని, ఆయన చేసిన అప్పులు తీరుస్తూనే, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు అవసరమైన సంక్షేమం.. రాష్ట్రాభివృద్ధిని కొనసాగిస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. తల్లికి వందనం పథకం అమలును ప్రభుత్వం, మంత్రి నారాలోకేశ్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని, జగన్ లా ఒకరికే ఇచ్చి, తల్లుల్ని మోసగించడం లేదన్నారు. చంద్రబాబు అనుభవానికి ప్రధాని మోదీ సహకారం తోడైనందునే ప్రజలకు ఎనలేని మేలు జరుగుతోందన్నారు. లింగారావుపాలెం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామ రూపురేఖలు మారుస్తామని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. లింగారావుపాలెం గ్రామ మహిళలకు ఉన్న చైతన్యం.. మరెవరికీ లేదన్నారు. కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించే గొడ్డలిపార్టీ నేతలు... ఆ పార్టీ సానుభూతిపరులు ఇతర రాష్ట్రాల్లో జరిగే అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తే.. వారికి వాస్తవాలు బోధపడతాయని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు పావులూరి శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, తోకల వీరయ్యా, కట్టా శ్రీహరిరావు, నంబూరి కృష్ణారావు, మురుకోట్ల శ్రీధర్ కుమార్, సాధినేని సుధీర్, తోకల రాజేష్, బుజ్జి, ఆలోకం వీరనారాయణ, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా 'స్పెషల్ క్యాంపెయిన్' జీఎం కార్యాలయంలో 'ఈ-వేస్ట్ డిస్పోజల్' కార్యక్రమం ప్రారంభం

**మన దునియా, అక్టోబర్ 09,మంచిర్యాల జిల్లా**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, సింగరేణి సంస్థ వ్యాప్తంగా అక్టోబర్ 2 నుండి 31 వరకు నిర్వహిస్తున్న 'స్పెషల్ డెడికేటెడ్ డ్రైవ్ - స్వచ్ఛత కార్యక్రమం'లో భాగంగా శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల) సేకరణ, విసిరణ (డిస్పోజల్) ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జీఎం ఆఫీస్ పరిసరాల్లో నిరుపయోగంగా ఉన్న, పాడైపోయిన ఎలక్ట్రికల్ స్పేర్ పార్ట్స్, మానిటర్లు, కీబోర్డులు, మౌస్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వయంగా సేకరించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ సేకరణ డబ్బాలో వేశారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ-వేస్ట్ పరికరాలను సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజ్ చేయడం వల్ల పర్యావరణానికి జరిగే తీవ్ర నష్టాన్ని అరికట్టవచ్చు. కార్యాలయాలలోనే కాకుండా, మన ఇళ్లలో కూడా పనికిరాని పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, వైర్లు, స్విచ్‌లు వంటి వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా నిర్దేశిత విధానంలో సేకరించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలి అని పిలుపునిచ్చారు.కార్యాలయాన్ని, గనులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు భూగర్భ, వాతావరణ కాలుష్యానికి కారణమయ్యే ఇ-వ్యర్థాల పట్ల ఉద్యోగులు, అధికారులు అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో (ఎస్ వో టూ జీఎం) జి.ఎల్. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్, ఏరియా ఈ అండ్ ఎం ఏజీఎం బాలాజీ భగవతీ జా, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) ఆర్.వి.ఎస్ ఆర్. కే, ప్రసాద్, డీజీఎం (సర్వే) బుఖ్యా దేశాయి, ఐటీ డి.వై.మేనేజర్ ,రవి, పర్చేస్ అధికారి, బాబు, ఏరియా అటవీ శాఖ అధికారి నవీన్ జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

అతి వేగానికి అడ్డుకట్ట

24 గంటలులారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

**మన దునియా,గోవిందరావుపేట (పస్రా), అక్టోబర్ 09**

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పస్రా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలు, పాటిస్తూ సీఐ దయాకర్ పర్యవేక్షణలో మేరకు పస్రా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.పండుగల నేపథ్యంలో రహదారులపై వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తాజుద్దీన్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. లారీ డ్రైవర్లు వాహనాలను నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రహదారులపై ఇతర వాహనదారులు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మళ్లీ ప్రమాదాలు జరగకుండా చర్యలు**

రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర విషాదానికి గురవుతున్నాయని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై బాధ్యతతో వ్యవహరించాలని ఎస్సై కోరారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసుల తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.ప్రయాణికులు, వాహనదారులు పోలీసులకు సహకరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని పస్రా పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్.సి ఆర్ పి ఆఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు






# చిక్కటి పాలు - చీకటి దందా పాలతో ప్రాణాలు హరి!

పశువులే లేవు.. పాలుమాత్రం వేల లీటర్లు?

నిజామాబాద్ కేంద్రంగా కల్తీ పాల దందా.

యూరియా, రసాయనాలతో విషపాలు తయారీ?

అనారోగ్యల పాలవుతున్న జనాలు పట్టించుకోని అధికారులు

కల్తీ పాలు-చిక్కటి పాలు -చీకటి దందా పాలతో ప్రాణాలు హరి!

పశువులే లేవు.. పాలుమాత్రం వేల లీటర్లు?

ఆర్మూర్ కేంద్రంగా కల్తీ పాల దండా.

యూరియా, రసాయనాలతో విషపాలు తయారీ?

అనారోగ్యల పాలవుతున్న జనాలు తనిఖీలు ఎక్కడ?

పట్టించుకోని అధికారులు

నిద్రమత్తులో అధికారులు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి,ఇందల్వాయి, ఆర్మూర్ బాల్కొండ, కమ్మర్పల్లి, బోధన్, సిరికొండ, కేంద్రంగా కల్తీ పాల వ్యాపారం జోరుగా సాగుతోందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. పదడుగులకు ఒక పాలకేంద్రం అప్పట్టుగా కేంద్రాలు వెలుస్తుండగా.. అసలు పాలు ఎక్కడ నుంచి వస్తున్నాయన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోతోంది. పశువుల సంఖ్యకు, మార్కెట్లోకి వస్తున్న పాల పరిమాణానికి పొంతన లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**యూరియా రసయనాల తో విషపాల తయారీ?**

పాలు చిక్కగా, తెల్లగా కనిపించేందుకు యూరియా, రసాయనాలు తదితర పదార్థాలను వినియోగిస్తున్నారన్నఆరోపణలు వినిపిస్తున్నాయి. నందిపేట్ మండలంలోని ఓ పల్లి ప్రాంతాన్ని కేంద్రంగా చేసుడుని కల్తీ పాటు తయారు చేసి ఆర్మూర్కు ప్రవారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**రోజుకు వేల లీటర్లు..పశువులు మాత్రం ఎక్కడ?**

స్థానికులు అటోబు, బైడ్లపై ఉదయం, సాయంత్రం తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోజుకు దాదాపు 12



వేల లీటర్ల వరకు పాలు అర్మూర్కు చేరుతున్నట్లు సమాచారం. ఇంత భారీ ముత్తంలో పాలు వస్తున్నా.. వాటి మూలాలు, నాణ్యతను అధికారులు పరిశిలిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**తెల్లగా కనిపిస్తే స్వచ్ఛమైన పాలేనా?**

వంటి పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ పాలను వినియోగిస్తున్నారు. కల్తీ పాలు దీర్ఘకాలంలో ప్రజలఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూప్ ప్రమాదం ఇందని ఆందోళన వ్యక్తమవుతోంది. బయటకు తెల్లగా, చిక్కగా కనిపిస్తే ఆది స్వచ్ఛమైన పాలేనని భావించడం ప్రజల పొరపాలేనని పలువురు హెచ్చరిస్తున్నారు.

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

ఇంత పెద్ద ఎత్తున పాల వ్యాపారం జరుగుతున్నా పశుసంవర్ధక, ఆహార భద్రత శాఖల అధికారులు ఏం కల్తీ పాలుయూరియా కలిపిన పాలు

**పరీక్షలో వెలుగులోకి కల్తీ**

చేస్తున్నారు? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పాల కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సమూనాలు సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ పాల చందాపై అధికారులు కవిన పర్యలు తీసుకుని, అసలు సూత్రధారులను బయటకు తీయాలని ప్రజలు కోరుతున్నారు..



## నరసరావుపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్తగా మండలనేని చరణ్ తేజ నియామకం హర్షం వ్యక్తం చేసిన శ్రేణులు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా)**

జనసేన పార్టీ నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తలుగా నలుగురు కీలక నేతలను పార్టీ అధిష్ఠానం నియమించింది. వీరిలో చిలకలూరిపేటకు చెందిన యువ నాయకుడు మండలనేని చరణ్ తేజకు చోటు దక్కడం పట్ల నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. చరణ్ తేజ నియామకంపై చిలకలూరిపేట నియోజకవర్గ జనసైనికులు, వీర మహిళలు, పార్టీ కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్న యువ నాయకత్వానికి తగిన గుర్తింపు దక్కిందని స్థానిక నేతలు కొనియాడారు. ఈ బాధ్యతతో పార్లమెంట్ పరిధిలో పార్టీ మరింత విస్తృతంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, చరణ్ తేజకు పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశాయి.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో పాల్గొన్నారు





ఈరోజు మంగళగిరిలోని మన ఎన్టీఆర్ భవన్ (టీడీపీ) కేంద్ర కార్యాలయంలో పార్టీ ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్‌తో మన ప్రియతమ నేత శ్రీ నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో పాల్గొన్నారు ... ఈ కార్యక్రమం ఎంతో సంతోషాన్నిచ్చింది... కష్టపడే కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ ఎంతటి విలువిస్తుందో అనే మాటకి ఉదాహరణ అంటూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే పేదరికం అనేది ఉండదు ప్రజల కోసం కృషి చేసే పార్టీ ఉంది అని గర్వంగా చెప్పుకునే విధంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు చేయబడుతుంది అంటూ మారెళ్ళ అప్పారావు మాట్లాడారు....సంస్థాగత బలాన్ని పెంచేందుకు ఇప్పటివరకు 8,300 మంది క్లస్టర్, బూత్ స్థాయి నాయకులకు శిక్షణ ఇచ్చామని, త్వరలోనే 50,000 మందికి శిక్షణను లక్ష్యంగా పెట్టుకున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గారు దిశానిర్దేశం చేశారు "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అన్న సిద్ధాంతాన్ని గుండెల్లో నింపుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి సైనికుల్లా పనిచేయాలని నారా లోకేష్ గారు ఇచ్చిన పిలుపు మాలో నూతనోత్తేజాన్ని ఇచ్చింది

# పేటలో అర్బన్ సీఐ రమేష్ పకడ్బందీ పెట్రోలింగ్

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణ సాయం

చిలకలూరిపేట పట్టణంలో అర్బన్ సీఐ పి. రమేష్ ఆదేశాల మేరకు పోలీసులు చేపట్టిన రాత్రి పెట్రోలింగ్ సత్ఫలితాలను ఇస్తోంది. సీఐ రమేష్ ముందుచూపుతో, రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం పటిష్టమైన గస్తీని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఆయన ఆదేశాలను పాటిస్తూ పట్టణంలోని చౌత్రి సెంటర్ వద్ద పోలీసులు నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తీవ్ర గాయాలై రక్తస్రావం జరుగుతున్న ఆ వ్యక్తిని గస్తీలో ఉన్న పోలీసులు వెంటనే గమనించారు. సీఐ రమేష్ ఎప్పటికప్పుడు సిబ్బందికి ఇచ్చే మార్గదర్శకాలను పాటిస్తూ పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది బాధితుడికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అర్బన్ సీఐ రమేష్ నిరంతర పర్యవేక్షణ, ఆయన ఆదేశాలతో విధుల్లో అప్రమత్తంగా ఉన్న పోలీసుల చొరవ వల్లే ఆ వ్యక్తికి సకాలంలో వైద్యం అంది ప్రాణాపాయం తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస

# డిజిటల్ వార్‌ఫేర్‌కు iTDP సైన్యం సిద్ధం కావాలి

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు
- 'మన వార్డు మన ప్రత్తిపాటి' పోస్టర్ ఆవిష్కరణ
- ఘనంగా చిలకలూరిపేట నియోజకవర్గ సోషల్ మీడియా వర్క్‌షాప్

**చిలకలూరిపేట:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో డిజిటల్ మాధ్యమాల్లో తిరుగులేని ఆధిక్యం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు నిచ్చారు. నియోజకవర్గ టీడీపీ వారియర్స్‌కు నిర్వహించిన సమగ్ర శిక్షణా వర్క్‌షాప్ ఆయన దిశానిర్దేశంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై సోషల్ మీడియా వేదికగా నిరంతరం గళమెత్తాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రత్యర్థులు చేసే తప్పుడు ప్రచారాలను, అసత్యాలను వాస్తవాలతో ఎప్పటికప్పుడు తిప్పికొట్టేలా డిజిటల్ సైన్యం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. 'మన వార్డు మన ప్రత్తిపాటి' పోస్టర్ ఆవిష్కరణకార్యక్రమంలో భాగంగా సరికొత్త డిజిటల్ క్యాంపెయిన్ "మన వార్డు – మన ప్రత్తిపాటి" ప్రత్యేక పోస్టర్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆవిష్కరించారు.



# బీసీ రిజర్వేషన్లపై వైసీపీ కోరుకున్నదే జరిగింది : ప్రత్తిపాటి





బలహీన వర్గాలు రాజకీయంగా ఎదగడం జగన్ కు సుతరామూ ఇష్టం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు కావని, స్థానిక ఎన్నికల్లో తమకు గెలుపు అవకాశాలున్నాయని జగన్ కలలు కంటున్నాడు. ప్రభుత్వపరంగా సాధ్యంకాకపోతే.. పార్టీ పరంగా రిజర్వేషన్లు అమలు చేస్తామన్న మాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడే ఉన్నారు. 34 శాతం రిజర్వేషన్ల ప్రాతిపదికనే కూటమి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుంది. జగన్ ఢిల్లీ పర్యటనలన్నీ... వ్యక్తిగత ప్రయోజనాలకోసమే సాగాయి. చంద్రబాబు ఆలోచనలు.. కృషి మొత్తం, రాష్ట్ర.. దేశ ప్రయోజానాల కోసమే చిలకలూరిపేటలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన ప్రత్తిపాటి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాధికారుల్ని ఆదేశించిన ఎమ్మెల్యేచట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్లు సాధ్యం కాకపోతే.. పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామన్న మాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడే ఉన్నారని, బీసీలకు మేలు జరగడం, బలహీనవర్గాలు రాజకీయంగా ఎదగడం జగన్ కు, వైసీపీనేతలకు సుతరామూ ఇష్టం లేదని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

# ఓటరులో ధైర్యం... శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల కవాతు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా )**

చిలకలూరిపేట:రాబోయే మున్సిపల్ ఎన్నికల నగారా మోగుతున్న వేళ, పట్టణంలో ఎన్నికల వేడి క్రమంగా రాజుకుంటోంది. అయితే, ఈ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, పూర్తి ప్రశాంత వాతావరణంలో జరగాలన్నదే పోలీసు యంత్రాంగం ప్రధాన సంకల్పం. ప్రతి పౌరుడూ నిర్భయంగా, స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో చిలకలూరిపేట పోలీసులు ప్రజల్లో భరోసా నింపేందుకు రంగంలోకి దిగారు.పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా 'మీకు అండగా మేమున్నాం' అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు చిలకలూరిపేట టౌన్ సీఐ రమేష్ నేతృత్వంలో శుక్రవారం సాయంత్రం భారీ సాయుధ కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. సుమారు 150 మంది ప్రత్యేక పోలీస్ బలగాలు ఏకతాటిపై కదులుతుండగా పట్టణ పురవీధులు ఖాకీ పహారాతో దద్దరిల్లాయి. స్థానిక ఎన్ఆర్‌టీ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ కవాతు చౌత్ర సెంటర్, కళామందిర్ సెంటర్ మీదుగా అడ్డరోడ్డు వరకు సాగింది. ముఖ్యంగా సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల్లో ఈ కవాతును ప్రత్యేకంగా నిర్వహించి, శాంతిభద్రతలకు విఘా



# ఉత్తమ ఉపాధ్యాయులకు కామన్‌పల్లి గల్ఫ్ అసోసియేషన్ ఘన సన్మానం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జన్నారం, అక్టోబర్ 09:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్‌పల్లి పాఠశాలకు చెందిన బాధావత్ ప్రకాష్ నాయక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు, జాదవ్ పాండురంగ మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడంతో కామన్‌పల్లి గల్ఫ్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.గల్ఫ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జునుగురు నాగరాజు, అధ్యక్షుడు జాడి కిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యాబోధనలో విశేష సేవలు అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు లభించడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, కృషి సమాజానికి ఆదర్శమని కొనియాడారు.విదేశాల్లో పనిచేస్తున్నప్పటికీ స్వగ్రామ అభివృద్ధికి, విద్యారంగ ప్రోత్సాహానికి గల్ఫ్ కార్మికులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు బాధావత్ ప్రకాష్ నాయక్, జాదవ్ పాండురంగలను శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. తమ సేవలను గుర్తించి సన్మానించిన గల్ఫ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జునుగురు నాగరాజు, అధ్యక్షుడు జాడి కిరణ్‌తో పాటు సభ్యులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు జునుగురు వెంకటేష్, చాట్ల తిరుపతి, బోర్లకుంట వెంకటేష్, వంగల శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ఎస్. కిరణ్ కుమార్ పదవి విరమణ

బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ రాజాగౌడ్

బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ రాజాగౌడ్

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ఎస్.కిరణ్ కుమార్ పదవీ విరమణ..... నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ప్రభుత్వం ఇటీవలే పోస్టింగ్

**అక్టోబర్ 09 : నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**



నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) రాజాగౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ఎస్.కిరణ్ కుమార్ పదవీ విరమణ చేయగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా కొనసాగుతున్న రాజాగౌడ్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ప్రభుత్వం ఇటీవలే పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్ఓ గీత, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలిసి స్వాగతం పలికారు. కాగా, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఇదివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ, బోధన్, ఆర్మూర్ లలో రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్.డీ.ఓ)గా విధులు నిర్వర్తించారు.

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం, అక్టోబర్ 10, 2026

# కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణలో స్వర్ణ యుగానికి నాంది

-రేవంత్ రెడ్డి పాలన నీతి నియమం లేని రాతియుగం

-కేసీఆర్ పాలనలో జరిగిన చెడు లేదు , కాంగ్రెస్ పాలనలో జరిగిన మంచి లేదు

-దేశమే అబ్బురపడేలా కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ స్కీమ్ లు

దేశమే సిగ్గుపడేలా రేవంత్ రెడ్డి సర్కార్ అవినీతి స్కాం లు

-ప్రజల చెంతకే పరిపాలనను చేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం

-ప్రజల సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు

-తండాలను పంచాయతీ లుగా మార్చిన చరిత్ర కేసీఆర్ దే

-ఒక జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలు ఒకే చోట ఉండేలా సమీకృత కలెక్టరేట్లు

-ఆధునిక హంగులతో సచివాలయ నిర్మాణం

-అన్ని మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఒకేచోట ఉండేలా సచివాలయం

-ప్రజల భద్రత కోసం, నేరాల కట్టడి కోసం పోలీస్ కమిషనరేట్ల పెంపు

-ఆర్టీసీని నష్టాల ఊబి నుంచి బయటపడే సేందుకు కార్గో సేవలు.

-ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కేసీఆర్ సర్కారు చరిత్రాత్మక నిర్ణయం

-భూముల రిజిస్ట్రేషన్ కోసం అందుబాటులోకి ధరణి పోర్టల్

-కొత్తగా మరో 76 పురపాలక సంఘాలు, మరో 7 మున్సిపల్ కార్పొరేషన్లు

-స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాల పెంపు

-ప్రతి గ్రామా నికి ఒక ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్

-ప్రతి గ్రామానికీ పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం ఏర్పాటు

-టీఎస్ఐపాస్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి పెట్టుబడుల వెల్లువ

-రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ రైతు బీమా

-నిరంతరాయంగా24 గంటల ఉచిత విద్యుత్

-అర్హులైన రైతుల పంట రుణాలను రెండు విడతలుగా మాఫీ

-కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి భారీ ఎత్తిపోతల తో గణనీయంగా సాగు విస్తీర్ణం

మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ

-రాష్ట్రవ్యాప్తంగా 2,500లకు పైగా రైతు వేదికలను నిర్మాణం

-గ్రామస్థాయిలోనే ఐకేపీ, పీఏ సీఎస్ కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వ్యవస్థ

-రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల పంపిణీలో తెలంగాణ దేశంలోనే ఫస్ట్

-పేదింటి ఆడబిడ్డ పెండ్లికి 'కళ్యాణలక్ష్మి, షాదీముబారక్' అమలు

-మిషన్ భగీరథ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచి నీరు

-కేసీఆర్ పదేళ్ల పాలనలో అమలు చేసిన పథకాలు ఒకటా? రెండా?

-తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చిన కేసీఆర్ పాలన మళ్ళీ రావాలి

-కాంగ్రెస్ పార్టీని బొందపెడితేనే తెలంగాణ కు మరోసారి విముక్తి

-మళ్ళీ కేసీఆర్ రాజ్యం తెచ్చేందుకు కదం తొక్కుదాం

-బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

-అట్టహాసంగా కేసీఆర్ ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలు

-వివిధ రంగాల ప్రముఖులకు ఘనంగా సన్మానం

-కేసీఆర్ చిత్ర పటాలకు పెద్ద ఎత్తున పాలాభిషేకాలు







**నిజామాబాద్,జిల్లా మన దునియా ప్రతినిధి: అక్టోబరు 9:-** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణలో ఒక స్వర్ణయుగానికి నాంది పలికిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో ఆవిష్కృతమైన స్వర్ణయుగం గురించి మననం చేసుకోవడానికి శుక్రవారం నిజామాబాద్ జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున పదేళ్ల పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని బీ ఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన కేసీఆర్ పదేళ్ల పాలన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలన నీతి నియమం లేని రాతియుగంగా అభివర్ణించారు.కేసీఆర్ పాలనలో జరిగిన చెడు లేదు , కాంగ్రెస్ పాలనలో జరిగిన మంచి లేదు అని ఆయన వ్యాఖ్యానించారు. దేశమే అబ్బురపడేలా కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ స్కీమ్ లు అమలు జరగగా దేశమే సిగ్గుపడేలా రేవంత్ రెడ్డి సర్కార్ అవినీతి స్కాం లు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు.
ప్రజల చెంతకే పరిపాలనను చేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం జయం సాధించిందని ఆయన పేర్కొంటూ ప్రజల సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు జరిగిందన్నారు.తండాలను పంచాయతీలుగా మార్చిన చరిత్ర కేసీఆర్ దన్నారు. ఒక జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలు ఒకే చోట ఉండేలా జిల్లా కేంద్రాల్లో సమీకృత కలెక్టరేట్లు, పోలీసు కార్యాలయాలను నిర్మించామని, అధికారుల నివాస సముదాయాల నిర్మాణం కూడా జరిగిందని, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు క్యాంపు ఆఫీసులను నెలకొల్పిన కేసీఆర్ సర్కార్ రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాల యాన్ని ఆధునిక హంగులతో నిర్మించిందని గుర్తు చేశారు. అన్ని మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఒకేచోట ఉండేలా ఈ సచివాలయాన్ని తీర్చిదిద్దామన్నారు.ప్రజల భద్రత కోసం, నేరాలను సమూలంగా అరికట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం పోలీస్ కమిషనరేట్ల సంఖ్యను పెంచగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేసేలా రాష్ట్రంలో ఏడు నూతన పోలీస్ కమిషనరేట్లు, 10 కొత్త పోలీస్ జిల్లాలు, 112 కొత్త పోలీస్స్టేషన్లు, 31 సర్కిల్ కార్యాలయాలు, 25 సబ్ డివిజన్ ఆఫీసులు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ యూనిఫాం సర్వీస్ డెలివరీ కోసం దేశంలోనే తొలిసారిగా పోలీస్ శాఖలో పని విభజనతో 16 వర్టికల్స్గా పని విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఠాణాల్లో రిసెప్షన్ వ్యవస్థ ఏర్పాటు చేసిందన్నారు. కాగా ఆర్టీసీని నష్టాల ఊబి నుంచి బయటపడ వేసేందుకు కార్గో సేవలను ప్రారంభించడం కూడా కేసీఆర్ ప్రభుత్వ ముందు చూపుకు తార్కాణ మన్నారు.ఫలితంగా ఆర్టీసీకి రోజుకు రూ.20 లక్షలకుపైగా అదనపు ఆదాయం సమకూరు తున్నదన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం బీ ఆర్ఎస్ ప్రభుత్వ విప్లవాత్మక నిర్ణయమన్నారు. ఇదిలాఉండగా భూముల రిజిస్ట్రేషన్ కోసం ధరణి పోర్టల్ను అందుబాటులోకి తీసుకు వచ్చిన పలితంగా ఇష్టా రాజ్యంగా రికార్డులు మార్చే సంస్కృతికి చెక్ పడిందన్నారు.ఒకప్పుడు భూమి రిజిస్ట్రేషన్ జరగాలన్నా, హక్కుల మార్పిడి జరగాలన్నా రోజుల సమయం పట్టేదని , పైరవీలు, అవినీతికి తావుండేదని జీవన్ రెడ్డి గుర్తు చేస్తూ ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత అరగంటలోనే రిజిస్ట్రేషన్, నిమిషాల వ్యవధిలోనే మ్యుటేషన్లు పూర్తవుతున్నాయని, అవినీతికి తెర పడిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో 52 మున్సిపాలిటీలు ఉండగా, కొత్తగా మరో 76 పురపాలక సంఘాలను ఏర్పాటు చేసిన కేసీఆర్ ప్రభుత్వం కార్పొరేషన్లు 6 మాత్రమే ఉండగా, ప్రభుత్వం మరో 7 మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందని, దీంతో రాష్ట్రంలో మున్సిపాలిటీల సంఖ్య 128కి, కార్పొరేషన్ల సంఖ్య 13కు పెరిగిందని ఆయన అన్నారు. జీహెచ్ఎంసీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం ఆస్తిపన్ను రాయితీ ఇచ్చిందన్నారు.
నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని 2018 సంవత్సరంలో తీసుకొచ్చారని, గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ చట్టాన్ని రూపొందిం చారని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాలను పెంచార చేస్తున్నారని ఆయన అన్నారు.ప్రతిగ్రామానికి చెత్త తొలగించేందుకు ఒక ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ను అందజేసిన కేసీఆర్ సర్కారు ప్రతి గ్రామానికీ పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం ఏర్పాటు చేసిందని తెలిపారు.మొక్కల పెంపకానికి పంచాయతీరాజ్ చట్టంలో 10 శాతం నిధులను గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయించి పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం సంరక్షణకు బీ ఆర్ఎస్ పాలనలో అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు జీవన్ రెడ్డి వివరించారు.రాష్ట్రంలో టీఎస్ఐపాస్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు వేలాది పరిశ్ర మలు వచ్చాయన్నారు.రాష్ట్రానికి వాటి ద్వారా రూ. 20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, వీటితో 22.5 లక్షల మంది ఉద్యో గ, ఉపాధి అవకాశాలను పొందారని, ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ద్వారా ఇప్పటి వరకు 334 చిన్న పరిశ్రమలను పునరుద్ధ రించారని, ముచ్చర్లలో 10,400 ఎకరా ల్లో అతిపెద్ద ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని,డ్రోన్ పాలసీని ప్రారం భించిన మొదటి రాష్ట్రం తెలంగాణనేనని ఆయన స్పష్టం చేశారు. వైద్యరంగాన్ని ఉమ్మడి పాలకులు అసలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. చిన్న జ్వరాలకే ప్రజలు ప్రాణాలు కోల్పోవా ల్సిన దుస్థితి ఉండేదన్నారు.సీఎం కేసీఆర్ నేతృ త్వంలో రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు.నిరుపేదలకు ఉచితంగా 58 రకాల పరీక్షలు నిర్వహించేందుకు ప్రతి జిల్లా దవాఖానలో డయాగ్నొస్టిక్ హబ్లను నెలకొ ల్పారన్నారు.తెలంగాణ వచ్చేనాటికి 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగారాష్ట్రం ఏర్పాటయిన తరువాత జిల్లాకొక మెడికల్ కాలేజీలను ఏర్పా టు చేసిన చరిత్ర కేసీఆర్ ది అని జీవన్ రెడ్డి శ్లాఘించారు.రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య పెరిగి, స్థానిక కోటాలో తెలంగాణ విద్యార్థులకే లబ్ధి చేకూరుతున్నదన్నారు.
ఏఎన్ఎంల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వారి డిజిగ్నేషన్ను ఆఫీసర్లుగా మార్చారన్నారు.పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ఏడాదికి రూ. 10,000 (యాసంగి, వానాకాలం సీజన్లకు కలిపి) నేరుగా రైతు ఖాతాల్లో జమ చేసేలా రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దేశమే అబ్బురపడేలా కేసీఆర్ సర్కారు ప్రజారంజక పాలనకు శ్రీకారం చుట్టిన విషయాన్ని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూరైతు ఏ కారణం చేతనైనా మరణిస్తే రూ. 5 లక్షల బీమా పరిహారాన్ని 10 రోజుల్లోనే కుటుంబ సభ్యుల ఖాతాలో జమ చేసేలా రైతు బీమా పేరుతో లైఫ్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేశారన్నారు. ఇప్పుడు ఈ రైతు బీమా పథకానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంగళం పాడిందని ఆయన మండిపడ్డారు. వ్యవసాయ అవసరాల కోసం నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ను నిరంతరాయంగా అందించిన చరిత్ర కేసీఆర్ దన్నారు. ఇప్పుడు విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిన నీచమైన చరిత్రను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూటగట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. అర్హులైన రైతుల పంట రుణాలను రెండు విడతలుగా మాఫీ చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రతీ విషయంలో రైతులకు వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.కాళేశ్వరం మరియు సాగునీరు: కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి భారీ ఎత్తిపోతల ప్రాజెక్టులు నిర్మించి గణనీయంగా సాగు విస్తీర్ణం పెంచడం లో బీ ఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించిందని ఆయన అన్నారు.మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణతో సాగునీటి వనరులను గణనీయంగా పెంచిన కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా 2,500లకు పైగా రైతు వేదికలను నిర్మించి, రైతులు సమావేశమై చర్చించుకోవడానికి మరియు వ్యవసాయ సలహాలు పొందడానికి వేదికగా మార్చారన్నారు. గ్రామస్థాయిలోనే ఐకేపీ, పీఏ సీఎస్ కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. ప్రతి 5,000 ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించి నేరుగా రైతులకు సేవలు అందించారన్నారు. ఎరువులు, నాణ్యమైన విత్తనాలు రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీలు అందించడం వంటివి చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి కోటి ఎకరాల భూమికి సాగు నీటి సరఫరా కల్పించాలన్న లక్ష్యాన్ని కేసీఆర్ సర్కారు చేరుకుందని జీవన్ రెడ్డి స్పష్టం చేస్తూ తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులను పండబెట్టి భూములు మళ్లీ ఎండబెడుతున్న నీచమైనది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లాలో ఎస్ ఆర్ ఎస్ పి రివర్స్ పంపింగ్ తో సాగునీటి సౌకర్యాలు మెరుగుపర్చాం.గుత్ప ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకున్నాం అని ఆయన అన్నారు. మొత్తం- 43 లక్షల 68 వేల 784 మంది ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకువృద్ధులు - రూ.2016,వితంతువులు - రూ.2016, వికలాంగులు - రూ.3016 (రూ.4016కి పెంపు), చేనేత కార్మికులు రూ.20165, కల్లు గీత కార్మికులు - రూ.20166, బీడి కార్మికులు - రూ.20167, ఒంటరి మహిళలు రూ.20168, ఎచ్.ఐ,వి. బాధితులు - రూ.20169, బోదకాలు - రూ.2016 10, కళాకారులు - రూ.2016 చొప్పున పెన్షన్లు అందజేసిన చరిత్ర కేసీఆర్ దన్నారు.పేదింటి ఆడబిడ్డ పెండ్లికి తల్లిదండ్రులు రంది పడొద్దనే ఉద్దేశంతో తెలంగాణ సర్కార్ 'కల్యాణలక్ష్మి, షాదీముబారక్' అమలులోకి తెచ్చిందన్నారు ఎంఎం ఆడబిడ్డ వివాహానికి రూ.1,00,116 లను ఆర్థిక సాయంగా అందజేస్తూ అండగా నిలిచిందని, దివ్యాంగ అమ్మాయిల వివాహానికైతే రూ.1,25,016ల చొప్పున అందజేసిందని,2014 అక్టోబర్ 2న ప్రవేశపెట్టిన ఈ పథకంతో ఎంతోమంది పేదలకు మేలు చేకూరిందని జీవన్ రెడ్డి స్పష్టం చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ అబద్దాల హోరులో ఈ పథకం కొట్టుకుపోయిందని మండిపడ్డారు.మిషన్ భగీరథ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచి నీటిని అందించిన ఘనమైన చరిత్ర కేసీఆర్ గారి పదేళ్ల పాలనది కాగా ఈ పథకాన్ని నీరుగార్చిన పాపం కాంగ్రెస్ దని విమర్శించారు.గురుకులాల్లో అనాథలకు 2 శాతం, ఎంబీసీలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించింది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు.రజక, నాయీబ్రాహ్మణు లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చిరజకులకు అధునాతన దోభీఘాట్లు, సెలూన్లకు నిధులను కేటాయిం చిందని ఆయన గుర్తు చేస్తూ ప్రభుత్వ సంస్థల్లో బట్టలు ఉతికే పనిని రజక సొసైటీలకే అప్పగించిందన్నారు.ఎస్సీల అభివృద్ధి కోసం దళితబంధు పథకం కింద షరతులు లేకుండా రూ.10 లక్షలు అందించిందన్నారు.వైన్షాపుల్లో ఎస్సీలు, గౌడ కులస్తులకు రిజర్వేషన్లను కల్పించిందన్నారు.ఏ ఇతర రాష్ట్రంలో లేనివిధంగా గౌడ కులస్తులే నీరా తీయడం, విక్రయాలు చేయాలని పేర్కొంటూ నీరా పాలసీని రూపొందించిందన్నారు.
హైదరాబాద్ ట్యాంక్బండ్ పీవీ మార్గ్లో రూ.20 లక్షలతో నీరా కేఫ్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కోకాపేటలో రూ. 300 కోట్ల విలువైన స్థలం గౌడ భవన్కు కేటాయించి, భవన నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేసిందన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ పదేళ్ల పాలనలో అమలు చేసిన పథకాలు ఒకటా? రెండా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర రూపురేఖలు మార్చిన కేసీఆర్ పాలన మళ్ళీ రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీని బొందపెడితేనే తెలంగా కు మరోసారి విముక్తి లభిస్తుందన్నారు.మళ్ళీ కేసీఆర్ రాజ్యం తెచ్చేందుకు కదం తొక్కుదాం అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అట్టహాసంగా కేసీఆర్ ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలు

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో సాధించిన విజయాలను కీర్తిస్తూ బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం దశాబ్ది ఉత్సవాలను గులాబీ సైన్యం అంబరాన్ని తాకేలా నిర్వహించింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం క్రిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. జిల్లా వ్యాప్తంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గులాబీ సైనికులు పాలాభిషేకం చేశారు. కాగా ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనకోసం, ఆ తరువాత జిల్లాల కోసం ఉద్యమించిన జేఏసీ నాయకులు, ఉద్యమకారులను జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.బార్ అసోసియేషన్ల ప్రతినిధులు, జర్నలిస్టులు, ఉద్యోగులు, పెన్షనర్లు, మహిళా, యువజన సంఘా లు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలను కూడా సత్కరించారు,భాగస్వామ్యం చేయాలి. కేసీఆర్ పదేళ్ల పాలనలో నిజామాబాద్ జిల్లాలో సాధించిన ప్రగతిని ఫ్లె క్సీ, కరపత్రాలద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళే ప్రయత్నం చేశారు.అప్పుడు-ఇప్పుడు' విధానంలో జిల్లాల్లో వచ్చిన మార్పులను ప్రజలకు వివరించే కార్యక్రమాలు చేపట్టారు.జిల్లాలో సాధించిన ప్రత్యేక విజయగాథలను ప్రజలకు తెలియజేసారు.జిల్లాల ఏర్పాటుతో కలిగిన ప్రయోజనాలు, ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులపై స్థానిక మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు.జిల్లా కేంద్రంలో యువతతో కలిసి ర్యాలీలు, బైక్ర్యాలీలు నిర్వహించడమే కాకుండా నాయకులందరూ బెలూన్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్దన్,షకీల్ ఆమేర్,మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్,మాజీ జడ్పీ ఛైర్మన్ విఠల్ రావు,బాజిరెడ్డి జగన్,మాజీ మేయర్ నీతూ కిరణ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం

శనివారం,
అక్టోబర్ 10, 2026

# బాల్కొండ ఎలక్ట్రానిక్ (శాటిలైట్) నూతన కార్యవర్గం ఎన్నిక

**నిజామాబాద్ జిల్లా మన దునియా**

బాల్కొండ నియోజకవర్గం లో నూతన ఎలక్ట్రానిక్ శాటిలైట్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక మోర్తాడ్ లో జరిగింది. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గం కి ఎన్నిక నిర్వహించారు నూతన అధ్యక్షులు గా సంతోష్ ఎం5న్యూస్, కార్యదర్శి గా డీఎస్ రవి ప్రైమ్ 9, క్యాషయర్ గా మల్లేష్, రాజ్ న్యూస్, సలహాదారు గా, యాదగిరి ఈజ గౌరవ అధ్యక్షులు గా మురళి టీన్యూస్ సభ్యులుగా హరీష్, ప్రకాష్,రమేష్,సాయిరాం రాజ్ కుమార్, చిరంజీవి, బ్రహ్మ, వేణు సురేష్ శ్రీనివాస్, శ్రీను అఖిల్, అశోక్ సభ్యులుగా ఉన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, సమస్యలపై పోరాడుతాం అని రానున్న రోజుల్లో జర్నలిస్ట్ లకు ఇళ్ళ స్థలాలు, ఇన్సూరెన్స్ లు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానాని అందరం సమిష్టిగా ప్రజా సమస్య లు ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరేలా మధ్య వారధిగా మీడియా పనిచేస్తది అని నూతన అధ్యక్షులు తెలిపారు



# భూ భారతి రీ-సర్వేలో పొరపాట్లకు తావివ్వొద్దు

## - జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠీ

### ఫతేపూర్లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజవర్గంలోని.సాలూరా మండలం ఫతేపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యటించారు. సుడిగాలి పర్యటన: గ్రామంలో చేపడుతున్న భూముల రీ–సర్వే (భూ భారతి) ప్రక్రియను శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.వారి వెంట ఆర్డీవో విజయ కుమారి,మండల తహసీల్దార్ నవాజ్తో పాటు మండల అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్ల బదిలీ..

**మన దునియా,హైదరాబాద్:డెస్క్**

తెలంగాణ లో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు జరిగాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ కార్యదర్శి లోకేశ్ కుమార్ జారీ చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ పోస్టింగ్? ఇచ్చిన స్థానాలివే..జగిత్యాల అదనపు కలెక్టర్? బి.రాజా గౌడ్?ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయంలో డిప్యూటేషన్పై ఉన్న ఎన్. ప్రసునాంబకు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పోస్టింగ్ ఇచ్చారు. హౌసింగ్ శాఖలో డిప్యూటేషన్పై ఉన్న డి.వెంకట మాధవరావును నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీ చేశారు.మహబూబ్నగర్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా ఉన్న పి.రాంరెడ్డికి వనపర్తి డీఆర్వోగా పోస్టింగ్ ఇచ్చారు. వెయిటింగ్?లో ఉన్న ఏ.యాదగిరిని మహబూబ్నగర్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా నియమించారు. మోహన్ సింగ్?ను రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా బాధ్యతలు అప్పగించారు. డిప్యూటీ కలెక్టర్? పి.పద్మ ప్రియకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్కు డిప్యూటేషన్ ఇచ్చారు. డిప్యూటీ కలెక్టర్? సీహెచ్? కృష్ణయ్యకు మేడ్చల్––మల్కాజిగిరి పరిధిలోని ఎస్డీసీ, యూఎల్సీ విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా పనిచేస్తున్న జి.కుమారస్వామిని పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా నియమించారు.




# ఇసుక లారీల అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అక్రమ పార్కింగ్పై కఠిన చర్యలు

**డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే వాహన యజమానులదే బాధ్యత**

**రోడ్డు ప్రమాదాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజలకు కూడా సమిష్టి బాధ్యత-వాహనాలను నిర్లక్ష్యంగా నడిపే వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేసేలా వెసులుబాటు**

**ప్రజలు సురక్షితంగా ఇంటికి చేరడమే పోలీసులు అంతిమ లక్ష్యం**

**మన దునియా,ములుగు జిల్లా:అక్టోబర్ 09**

ములుగు జిల్లాలో ఇసుక లారీల ద్వారా జరుగుతున్న అతివేగ ప్రయాణం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, రహదారులపై అక్రమ పార్కింగ్ వంటి ఉల్లంఘనలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రజల ప్రాణ భద్రతకు విఘాతం కలిగించే విధంగా వాహనాలు నడిపినా, ట్రాఫిక్కు అంతరాయం కలిగించేలా లారీలను నిలిపినా సంబంధిత వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ గారు తెలియజేశారు.అదేవిధంగా ఇసుక లారీ డ్రైవర్లు నిర్దేశిత వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యంగా లేదా ప్రమాదకరంగా వాహనాలు నడపరాదని సూచించారు. ముఖ్యంగా జనావాస ప్రాంతాలు, ప్రధాన రహదారులు, విద్యాసంస్థలు, రద్దీగా ఉండే కూడళ్ల వద్ద అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని ఆదేశించారు.అదేవిధంగా, రహదారులపై, ప్రధాన కూడళ్ల వద్ద, ప్రజలకు మరియు ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా ఇసుక లారీలను అక్రమంగా పార్కింగ్ చేయరాదని, వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అదేవిధంగా ఇసుక లారీల యజమానులు తమ డ్రైవర్లకు రహదారి భద్రతా నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేల చొరవ తీసుకోవాలని సూచించారు. ఇట్టి నిబంధనలను ఉల్లంఘిస్తే ఆయా వాహన డ్రైవర్లతో పాటు యజమానులను కూడా బాధ్యులను చేస్తామని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాహనాలను చట్ట ప్రకారం సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవర్లు తాగి వాహనాలు నడపకూడదని, మీ నిర్లక్ష్యం వేరొకరి ప్రాణాలకు అపాయం కలిగించకూడదని హెచ్చరించారు. ములుగు జిల్లాలోకి వచ్చి వెళ్లే ప్రతి లారీని తనిఖీ చేయడం జరుగుతుందని డ్రైవర్లు తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడితే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు. ప్రజలు కూడా ఎవరైనా వ్యక్తులు తాగి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించిన, ఏదైనా వాహనం నిర్లక్ష్యంగా, ప్రజలకు హాని కలిగించేలా నడుపుతున్నట్టు చూసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి లేదా అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తద్వారా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు ములుగు జిల్లాలోనీ సంబంధిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అక్రమ పార్కింగ్కు పాల్పడే వారిపై వర్తించే చట్టాల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని



వెల్లడించారు.రహదారి భద్రతను పరిరక్షించడం, ట్రాఫిక్ను క్రమబద్ధీకరించడం, ప్రమాదాలను నివారించడమే ములుగు జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని, ప్రజల భద్రతకు భంగం కలిగించే ఎలాంటి ఉల్లంఘనలనూ సహించేది లేదని, ఇసుక లారీ యజమానులు, డ్రైవర్లు పోలీస్ శాఖకు సహకరిస్తూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలు కూడా రోడ్డు భద్రతలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో భారీ భూ స్కాం.. ప్రొహిబిటేడ్ భూమికి రిజిస్ట్రేషన్

## నిజామాబాద్ జిల్లాలో భారీ భూ స్కాం ఒకటి వెలుగు చూసింది.

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ భూమికి స్కాం జిల్లాలో భారీ భూ స్కాం.. ప్రొహిబిటేడ్ భూమికి రిజిస్ట్రేషన్ నిజామాబాద్ జిల్లాలో భారీ భూ స్కాం ఒకటి వెలుగు చూసింది. నిజామాబాద్ జిల్లాలో భారీ భూ స్కాం ఒకటి వెలుగు చూసింది. ఏకంగా 22ఏ జాబితాలో ఉన్న ప్రొహిబిటేడ్ భూమికి అధికారులు రిజిస్ట్రేషన్ చేసి పెట్టారు. ఈ భూమి విలువ సుమారు రూ.6 కోట్ల పైచిలుకు ఉండడం గమనార్హం.నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో గత నెల ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగింది. కాగా.. ఈ భూమి పూర్తిగా నిషేధిత జాబితాలో ఉంది. ఫారెస్ట్ భూమికి ఆనుకుని ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని కొందరు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అంతేకాదు అడ్డదారిలో తమ పేరిట రిజిస్ట్రేషన్ కూడా చేసి పెట్టారు.నిజామాబాద్ ల్యాండ్ స్కాం అర్సపల్లి శివారులో..నిజామాబాద్ నార్త్ మండలం పరిధిలోని అర్సపల్లి శివారు సర్వే నంబరు 249 పూర్తిగా గవర్నమెంట్ ల్యాండ్. ఈ భూమికి సంబంధించి ఎవరికీ ఎలాంటి హక్కులు లేవు. ఒకవేళ అసైన్డ్ హక్కులు కల్పించినా రిజిస్ట్రేషన్ వీలుకాదు. అధికారులకు కూడా ఈ అధికారం లేదు. కానీ, ఇవన్నీ పక్కనబెట్టి నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారి గత నెల అంటే సెప్టెంబరులో డాక్యుమెంట్ పూర్తి చేశారు. డాక్యుమెంట్?లో మొత్తం 6,666 గజాలు దాదాపు ఎకరంన్నర భూమికి ఎలాంటి పరిశీలన చేయకుండా రిజిస్ట్రేషన్ చేసి పెట్టడం గమనార్హం. ఈ భూమి సర్వే నంబరు 249/1 కాగా.. ఇది పూర్తిగా ప్రొహిబిటెడ్ లిస్టులో ఉంది.నిజామాబాద్ ల్యాండ్ స్కాం । ఫేక్? సర్టిఫికెట్లు సృష్టించి..అక్రమార్కులు ఇంతటితో ఆగలేదు. ఈ భూమిని తమ సొంతం చేసుకునేందుకు ఏకంగా ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించారు. ఫేక్ పట్టా, నకిలీ నాలా పత్రం సమర్పించారు. డాక్యుమెంట్ వచ్చిందే అదునుగా ఎలాంటి వెరిఫై చేయకుండానే అర్బన్ సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి పెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో లక్షలు చేతులు మారినట్లు కోడై కూస్తోంది.

**నిజామాబాద్ ల్యాండ్ స్కాం । కబ్జా వ్యవహారంపై ఫిర్యాదు**

ఇంతవరకు బాగానే ఉన్నా.. ఈ కబ్జా వ్యవహారంపై గత నెల 24న ఓ వ్యక్తి




ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయలు విలువ చేసే గవర్నమెంట్ ల్యాండ్?ను కబ్జా చేయడమే కాకుండా తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ ఆఫీసులో ఇచ్చిన ఈ ఫిర్యాదు కాపీని అక్కడి సిబ్బంది తొక్కిపెట్టినట్లు తెలుస్తోంది. ఏళ్లుగా డీఐజీ కార్యాలయంలో పాతుకుపోయిన ఉద్యోగి ఒకరు ఈ విషయం బయటకు రాకుండా మేనేజ్ చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. అసలు వృత్తిని వదిలేసి సొంత వ్యాపకాలకు పరిమితమైన ఈ స్వామి.. ఇప్పుడు ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారం సైతం బయటకు రాకుండా అన్నీ తానై మేనేజ్ చేయడం వెనుక రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఇక.. ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. మరోవైపు ఈ విషయమై జిల్లా కలెక్టర్ విచారణ చేయించాల్సి ఉంది. ప్రభుత్వ భూముల కబ్జా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా ఉంది. కానీ, కిందిస్థాయి అధికారులు ఈ 22ఏ జాబితాను సైతం లెక్కచేయకుండా ఇలా అక్రమాలకు పాల్పడటం గమనార్హం.

# ధాన్యం అక్రమ తరలింపునకు తావివ్వొద్దురైతులు, వినియోగదారుల ప్రయోజనాలే ముఖ్యం రైస్ మిల్లర్లకు సీపీ సాయి చైతన్య సూచన

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ ప్రతినిధులతో సిపి సాయి చైతన్య మాట్లాడుతూ.ధాన్యం కొనుగోళ్లు, విక్రయాల్లో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య రైస్ మిల్లర్లకు సూచించారు. ధాన్యాన్ని అధిక ధరలకు ఇతర ప్రాంతాలకు తరలించడం, కృత్రిమ కొరత సృష్టించే చర్యలకు పాల్పడవద్దని స్పష్టం చేశారు.శుక్రవారం నిజామాబాద్ రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రతినిధులు, మిల్లర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.ఎల్నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని పంటల సాగు, దిగుబడులపై ప్రభావం పడే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు, నిల్వలు, రవాణా, విక్రయాల్లో ప్రభుత్వ నిబంధనలు, ధరల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ప్రజలకు బియ్యం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా చూడాలని, ధరల భారం సామాన్యులపై పడకుండా సహకరించాలని కోరారు. రైతుల కష్టానికి తగిన ప్రాధాన్యం ఇస్తూనే వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలని పేర్కొన్నారు.ధాన్యం, బియ్యం సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు డీసీపీ ఎన్. శుభం ప్రకాష్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం. శ్రీకాంత్రెడ్డి, జిల్లా మేనేజర్ బి. ప్రవీణ్, ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేశం, రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి మోహన్రెడ్డి, మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం, అక్టోబర్ 10, 2026

# నిరంతర పర్యవేక్షణతో ప్రాథమిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయండి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ కేటగిరిల పర్యవేక్షణ సిబ్బందిని ప్రోగ్రామ్ అధికారులు వారి వారి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై ముఖ్యంగా కీటకజనిత వ్యాధులు, రీజనల్ వ్యాధులు, జీవన శైలి వ్యాధులు, టీబీ ఎంబీఏ, క్షయ, మాతా శిశు ఆరోగ్యం, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం, పోషకాహారం, మొదలగు జాతీయ కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ పామూరి ఐఏఎస్ హాజరయ్యారు. ప్రభుత్వ ఆరోగ్యంపై, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు గట్టి నమ్మకాన్ని కలిగించాలన్నారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన కేసు ఏరియాలో 10 శాతం గృహాలను సందర్శించాలన్నారు. పర్యవేక్షక సిబ్బంది ఎవరు కూడా తమ విధులను, నిబంధనలకు విరుద్ధంగా చేయరాదని ఆశ మరియు ఏఎన్ఎం యొక్క విధులను ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. సూపర్వైజర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు తనిఖీలు చేయాలనిపిహెచ్సిలో కాలం వెళ్ళదీయరాదని అన్నారు. ప్రతి పర్యవేక్షణ సిబ్బంది ఈనెల అక్టోబర్ నుండి వారి యొక్క అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం ఏటీపీని ఇవ్వాలని, దీని ఆధారంగా డైలీ టూర్ డైరీ ని రాయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో వారు చేసిన పనికి ఆధారంగా ప్రతివారం ఏఎన్ఎం ఆశ చేసిన పనితనాన్ని డీఎస్సీ వైద్యాధికారికి వారాంతంలో ఇవ్వాలని అన్నారు. జిల్లా ఉప వైద్యాధికారులు పర్యవేక్ష క సిబ్బంది ఏటీపీని డైలీ డైరీ ని పరిశీలించాలని, క్షేత్ర స్థాయిలో తప్పకుండా టైం స్టాంపు కెమెరా ద్వారా ఫోటోలని తీసి వైద్యాధికారికి సమర్పించాలన్నారు. పర్యవేక్షక సిబ్బంది అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ఆశ మరియు ఏఎన్ఎం కు నిరంతరం అవగాహన కలిగిస్తూ ఉండాలని, వారి సెక్టార్ మరియు ఉప కేంద్ర పరిధిలో అన్ని రకాల ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయి సందర్శనలో పని వివరాలు నమోదు చేయాలని, ఉప కేంద్రంలో మందుల స్టాక్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రోగులకు ఆటంకం కలగకుండా ఆన్లైన్లో ఇండెంట్ ని జనరేట్ చేయాలన్నారు. అదేవిధంగా పోషకాహారము, అవగాహన సదస్సులను నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులను నెలలో ఒకరోజు వైద్య సిబ్బందితో శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు రోజుకు 60 నుంచి 70 రోగులు వస్తారని ఈ సంఖ్యను 120 నుండి 140 కి పెంచాలని అన్నారు. వీటితోపాటు పరిసరాల పరిశుభ్రత, ఇంకుడు గుంతలను ప్రతి పీహెచ్సీ పరిధిలో ఏర్పాటు చేసుకోవాలన్నారు.

**ప్రోగ్రాం అధికారులకు ప్రత్యేక సమీక్ష**

ప్రభుత్వం విద్యా వైద్య రంగాలను బలోపేతం చేయాలని కోరుచున్నదని. ప్రతి ప్రోగ్రాం అధికారి జిల్లాలో మారుమూల పీహెచ్సీలను మొదటి ప్రాధాన్యతగా సందర్శించాలన్నారు. సమయానికి సందర్శించి ఉద్యోగుల సమయపాలన





పరిశీలించాలన్నారు. జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి, పిహెచ్సి స్థాయి లో నిర్వహించే కార్యక్రమాలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేయాలన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట అనుగుణంగా ప్రతి ఆసుపత్రి జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఆధ్వర్యంలో రిజిస్టర్ అయి ఉండాలని అన్నారు. ఐ డి ఓ సి లోని వివిధ శాఖల ఉద్యోగులకు జీవన శైలి వ్యాధులపై అవగాహన మరియు పరీక్షలు నిర్వహించాలన్నారు. టీబీ ఎంబీఏ ద్వారా జిల్లా ఒక వైద్యాధికారులు డివిజన్ స్థాయి ఉద్యోగులందరినీ ఆరోగ్య శిబిరాలకి తరలించి ఆరోగ్య సేవలను అందించాలన్నారు. వైద్య ఉద్యోగులందరూ మీ ప్రమాణం హాజరును వేయాలని అని, డివిజన్ స్థాయిలో పి ఎస్ సి ల వారీగా అత్యవసరమైన పరికరాలను జాబితాను రూపొందించే జిల్లా వైద్యాధికారికి సమర్పించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ గారితో పాటు జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విద్య, డాక్టర్ రవీందర్, డాక్టర్ సికందర్, పి ఓ డి టి డాక్టర్ అంజన్న,ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ , డాక్టర్ కీర్తన, డాక్టర్ భార్గవి , డాక్టర్ శ్రావ్య, డిప్యూటీ డెమో దుర్గారావు, డి హెచ్ ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు, డిపిఓ విశాల, డి డి ఎం నారాయణ, ఏవో సందీప్ ఆ బోధన్ మరియు నిజామాబాద్ డివిజన్లో పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యం

## విజేతలకు బహుమతులు, పతకాల ప్రదానం

## బాన్సువాడ ఫారెస్ట్ రేంజ్ అధికారీ హబీబ్

**బాన్సువాడ, మన దునియా:**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గవర్నమెంట్ హై స్కూల్ )లో శుక్రవారం వన్యప్రాణుల వారోత్సవాలు--2026 సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫారెస్టు రేంజ్ అధికారి హబీబ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ ప్రాధాన్యతను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో వాలీబాల్ టైగర్ కప్ పోటీలను కూడా నిర్వహించారు.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, పతకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోది జన్మదిన సందర్భంగా 'సేవా సంకల్ప' కార్యక్రమం

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 9**

పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని =ఖాజా హైస్కూల్‌లో ప్రధాని శ్రీ నరేంద్ర మోది పుట్టినరోజు పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాము. పిల్లలందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.?గెలుపొందిన విద్యార్థులకు మాజీ మంత్రివర్యులు శ్రీ పత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా మొదటి, రెండవ, మూడవ బహుమతులు (షీల్డులు) అందజేయడం జరిగింది. ?ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు , మాజీ పల్నాడు జిల్లా నెల్లూరు ఈశ్వర్ రంజిత్ , పట్టణ అధ్యక్షులు కోట పవన్ కుమార్ గాంధీ , ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య , బిజెపి నాయకులు కూటమి నాయకులు, =ఖాజా హైస్కూల్ సుధాకర్ మాస్టర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వ్యసన విముక్తిపై అవగాహన.. విద్యార్థులకు మార్గదర్శనం!

## లివింగ్ సోబర్ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన లోయోలా అకాడమీ ఎం.బి.ఏ. విద్యార్థులు

## మద్యపానం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు.. కౌన్సెలింగ్ ప్రాధాన్యంపై అవగాహన

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కామారెడ్డి'నగరంలోని డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యపానం, మాదకద్రవ్యాల వ్యసనాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకోవడంతోపాటు, వ్యసన విముక్తి ప్రక్రియపై అవగాహన పెంపొందించుకునేందుకు లోయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు లివింగ్ సోబర్ పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. కళాశాలలోని ద్వితీయ సంవత్సరం ఎం.బి.ఏ. సెక్షన్--ఎ విద్యార్థులు శుక్రవారం ప్లానెట్ --కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా ఈ సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యసనాలకు దారితీసే పరిస్థితులు, వాటివల్ల వ్యక్తులు, కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలు, వ్యసనాల నుంచి బయటపడేందుకు అవసరమైన పునరావాస విధానాల గురించి తెలుసుకున్నారు. వ్యసన విముక్తిలో కౌన్సెలింగ్, భావోద్వేగపరమైన మద్దతు, నిపుణుల మార్గదర్శకత్వం ఎంత కీలకమో వివరంగా అవగాహన పొందారు.

**వ్యసనాలకు దూరంగా ఉండటమే లక్ష్యం**

లివింగ్ సోబర్ కేంద్రం డైరెక్టర్ శ్రీ గిడియన్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యపానం, మాదకద్రవ్యాలకు వ్యక్తులు ఎలా బానిసలవుతారు? వ్యసనాలకు ప్రధాన కారణాలు ఏమిటి? వాటి నుంచి



బయటపడటానికి ఎలాంటి సహకారం అవసరం? అనే అంశాలను వివరించారు. క్రమబద్ధమైన శిక్షణ, నిపుణుల కౌన్సెలింగ్, సరైన మార్గదర్శకత్వం, నిరంతర సహకారం ద్వారా వ్యసనాలకు బానిసైన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితాన్ని ప్రారంభించేందుకు అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఆచరణాత్మక ఉదాహరణలతో వ్యసన విముక్తి ప్రక్రియను వివరించడంతో విద్యార్థులకు ఈ అంశంపై మరింత స్పష్టత లభించింది. వ్యసన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, బాధితులకు సరైన సమయంలో సహాయం అందించడం, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సమాజంలో అవగాహన కల్పించడం అవసరమనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకున్నారు.కళాశాల యాజమాన్యం మార్గదర్శకత్వంలో కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.బి. బాబు, కరస్పాండెంట్ డా. ఎ. రెక్స్ ఏంజెలియో, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బి. బాబు నాయకత్వం, మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ స్టీఫెన్ ఆశీర్వాదం సమన్వయం, సహకారంతో సందర్శన విజయవంతమైంది. విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు పాత్ర పోషించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్..

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**

హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే ఆటపాటల సాంస్కృతిక వైభవమే బతుకమ్మ పండుగ అని ఆయన పేర్కొన్నారు. పువ్వులనే దేవతగా కొలుస్తూ, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ పండుగ దేశంలోని సంప్రదాయ పండుగలన్నింటిలో ప్రత్యేకమైనదని కేసీఆర్ అన్నారు. తెలంగాణ జీవన విధానానికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సామాజిక సంస్కృతికి అద్దం పడుతూ ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో అంతర్భాగంగా నిలిచిందని పేర్కొన్నారు.

**తొమ్మిది రోజుల పాటు సందడి**

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య జరుగుతుందని కేసీఆర్ తెలిపారు. ఆడపడుచులు కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో కలిసి ఒకచోట చేరి బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగను ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని పూజిస్తూ, తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రజల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

**బతుకమ్మకు రాష్ట్ర పండుగ హోదా**

తెలంగాణ తొలి ప్రభుత్వం బతుకమ్మకు రాష్ట్ర పండుగ హోదా కల్పించడంతో పాటు, ఆడబిడ్డలకు కానుకగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని కేసీఆర్ గుర్తుచేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ కేసీఆర్ మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలిపారు..



# పల్లెబోగుడా తండాలో అటవీ భూముల వివాదం

## పల్లెబోగుడా పల్లెబోగుడా తండాలో అటవీ భూముల వివాదం

## నాగిరెడ్డిపేట మండలం పల్లెబోగుడా తండాలో అటవీ భూముల వివాదం నేపథ్యంలో ట్రాక్టర్ల స్వాధీనానికి అధికారుల యత్నాన్ని గిరిజనులు అడ్డుకున్నట్లు సమాచారం.

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం పల్లెబోగుడా తండాలో అటవీ భూముల వివాదం నేపథ్యంలో ఉద్రిక్తత నెలకొంది. గతంలో సాగు చేసినట్లు చెబుతున్న భూముల్లో మళ్లీ సాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో అటవీ అధికారులు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా, తండావాసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు, గిరిజనులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.పల్లెబోగుడా తండాలో అటవీ భూముల సాగుపై వివాదంసుమారు 14 ఎకరాల భూమిని చదును చేసేందుకు ప్రయత్నించారన్న అటవీ శాఖ ఆరోపణట్రాక్టర్లను స్వాధీనం చేసుకునేందుకు అధికారుల యత్నంఅడ్డుకున్న తండా వాసులు.. ఉద్రిక్తంగా మారిన పరిస్థితులుమహిళ పురుగుల మందు తాగిఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులసమాచారంట్రాక్టర్ల స్వాధీనానికి అటవీ అధికారుల యత్నంఅటవీ శాఖ అధికారుల సమాచారం ప్రకారం, సుమారు 14 ఎకరాల అటవీ భూమిని చదును చేసేందుకు ప్రయత్నాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎల్లారెడ్డి అటవీ రేంజ్ అధికారి రమేష్ ఆధ్వర్యంలో అధికారులు పల్లెబోగుడా తండాకు చేరుకున్నట్లు సమాచారం.భూమిని చదును చేసేందుకు ఉపయోగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే తండాకు చెందిన మహిళలు, పురుషులు ట్రాక్టర్లను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది.గతంలో ఇతర ట్రాక్టర్లతో భూమిని చదును చేసినప్పుడు చర్యలు తీసుకోకుండా, ఇప్పుడు తమ ట్రాక్టర్లను ఎందుకు తీసుకెళ్తున్నారని తండావాసులు అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. తమ ట్రాక్టర్లను తీసుకెళ్లేందుకు అనుమతించబోమని వారు స్పష్టం చేసినట్లుట్రాక్టరు నిప్పంటించే ప్రయత్నం? ట్రాక్టర్లను స్వాధీనం చేసుకునే ప్రయత్నాల నేపథ్యంలో ఒక ట్రాక్టర్కు నిప్పంటించేందుకు ప్రయత్నం జరిగినట్లు సమాచారం. అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు స్వతంత్రంగా నిర్ధారణ కావాల్సి ఉంది. మరోవైపు, ట్రాక్టర్ను తీసుకెళ్లేందుకు అధికారులు ప్రయత్నించడంతో ట్రాక్టర్ యజమాని వినోద్ తల్లి సంత్యాలి తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు స్థానికులు తెలిపినట్లు వార్తా సమాచారం పేర్కొంటోంది.ఆమె అస్వస్థతకు గురికావడంతో తండావాసులు ద్విచక్ర వాహనంపై ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం



ఆమె ఆరోగ్య పరిస్థితిపై అధికారిక సమాచారం అందుబాటులో లేదు.పోలీసుల మోహరింపు.. వెనుదిరిగిన అధికారులుపరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అటవీ అధికారులు, నాగిరెడ్డిపేట పోలీసులు అక్కడికి చేరుకున్నట్లు సమాచారం. నాలుగు మండలాలకు చెందినపోలీసులను మోహరించినట్లు వచ్చిన సమాచారాన్ని అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.తండావాసులు ట్రాక్టర్లను అడ్డుకోవడంతో చివరకు అటవీ అధికారులు వాటిని స్వాధీనం చేసుకోకుండానే వెనుదిరిగినట్లు కథనంలో పేర్కొన్నారు.అధికారుల స్పందనపై స్పష్టత రావాల్సి ఉంది అటవీ భూములపై హక్కులు, గతంలో సాగు చేసిన భూముల పరిస్థితి, ప్రస్తుతం సాగు ప్రయత్నాలపై అటవీ శాఖ వాదన, తండావాసుల అభ్యంతరాలు వంటి అంశాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై అటవీ శాఖ ఉన్నతాధికారుల అధికారిక స్పందన కూడా అందుబాటులో లేదు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం, అక్టోబర్ 10, 2026

# దివ్యాంగులకు స్నేహా సొసైటీ అండగా నిలవడం అభినందనీయం

మానసిక దివ్యాంగులకు స్నేహా సొసైటీ అండగా నిలవడం అభినందనీయమని నిజామాబాద్? జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్? సివిల్? జడ్జి ముద్దసాని నీలిమ అన్నారు.

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా కంటేశ్వర్ : మానసిక దివ్యాంగులకు స్నేహా సొసైటీ అండగా నిలవడం అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్? సివిల్? జడ్జి ముద్దసాని నీలిమ అన్నారు. నగరంలోని నిజామాబాద్ మారుతినగర్?లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. స్నేహ సొసైటీ నిజామాబాద్ । దివ్యాంగులను పెంచడం కష్టంగా భావించొద్దు..ఈ సందర్భంగా సీనియర్? సివిల్? జడ్జి నీలిమ మాట్లాడుతూ.. దివ్యాంగులను పెంచడం కష్టంగా భావించొద్దన్నారు. అలాగే వారిని పెంచడం పెద్ద కష్టమైన పనేమి కాదని వివరించారు. అలాంటి వారికి స్నేహా సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అనిర్వచనీయమన్నారు. మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో అవగాహన లేని రోజుల్లో ఒక మానసిక వికలాంగుల పాఠశాల ఏర్పాటు చేయాలంటే సిద్దయ్య జ్యోతిలు ఎంతో శ్రమపడి ఉంటారన్నారు. వారి శ్రమకు ఫలితమే నేడు అనేకమంది దివ్యాంగులు విద్యను ఇతర సేవలను అందుకోగలుగుతున్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన మెడికల్? కళాశాల మానసిక వైద్యశాఖాధిపతి డాక్టర్ విశాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ దివ్యాంగ బాలలను చిన్న వయసులోనే గుర్తిస్తే వారి వైకల్యాన్ని తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తమ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ బాలరాజ్ నాయక్, అడ్వకేట్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ, స్నేహ సొసైటీ కార్యదర్శి, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, టాటా ఇన్సూరెన్స్ మేనేజర్ సాయిరాం, రాజశ్రీ, బాలాజీ, సత్యనారాయణమూర్తి, సుమన్, మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.




# అనుచరులకు పదవుల కోసం పట్టు

కత్తిమీద సాములా మారింది. ఎందుకంటే అక్కడ

... డీసీసీబీ, ఐడీసీఎంఎస్, మార్కెట్ కమిటీ పోస్టుల కోసం లీడర్ల ప్రయత్నాలు

... నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కీలక పోస్టుల కోసం అధికార పార్టీలో ముసలం

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు దశాబ్ద కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో పదవుల పందేరం అధినేతల మధ్యనే ఆధిపత్య పోరుకు దారితీసింది. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నిజామాబాద్ జిల్లాలో డీసీసీబీ, ఐడీసీఎంఎస్ లకు పాత పాలకవర్గాలను తప్పించి కొత్త వారికి, అప్పటికే ఉన్న వారిని తమ పార్టీలోకి చేర్చుకుని కొనసాగించారు. రెండు కీలక పాలకవర్గాలకు పదవి కాలం ముగియగా కొత్త వారిని ఎంపిక చేయడం కత్తిమీద సాములా మారింది. ఎందుకంటే అక్కడ పదవులను తమ అనుచరులకు ఇచ్చేందుకు నిజామాబాద్ జిల్లాలో కీలక నేతలు పట్టుబడుతున్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, రాష్ట్ర పీసీసీ కోశాధికారి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలు తమ అనుచరులకు పదవులు ఇప్పించుకునేందుకు సై అంటూ సై అంటున్నారు.

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇటీవల ఎస్టీకి రిజర్వు అయ్యింది. ఇది వరకే ఐడీసీఎంఎస్, డీసీసీబీల పాలకవర్గాల పదవి కాలం ముగియడంతో ఆ స్థానాలపై ముగ్గురు నేతలు కన్నేశారు.

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

**నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ పదవి**

కోసం ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిలు తమ అనుచరులకు పదవులు కావాలని ప్రయత్నాలు ముమ్మురం చేసుకున్నారు. రాష్ట్రంలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో కీలక పదవుల వ్యవహారంలో నిజామాబాద్ జిల్లాలో కీలకనేతల మధ్యనే పోరుకు దారితీసింది. సలహాదారులు సుదర్శన్ రెడ్డి తాజామాజీ కుంట రమేష్ రెడ్డి కోసం, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పురాణ్ రెడ్డి కోసం, రూరల్ ఎమ్మెల్యే మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి కోసం పదివిని ఇప్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు శాయశక్తులను ఒడ్డుతున్నారు. డీసీసీబీ చైర్మన్ పదవి కీలకం కావడంతో తమ అనుచరులనే కుర్చీ మీద కూర్చుండబెట్టేందుకు రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పుతున్నారు.

**నిజామాబాద్ జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ**

(ఐడీసీఎంఎస్) పదవి కోసం ప్రధానంగా పోటీ నెలకొంది. ప్రస్తుత తాజామాజీ తారాచంద్ నాయక్ తనకు మరోసారి కొనసాగించే అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుత నిజామాబాద్ సిటీ డీసీసీబీ ప్రెసిడెంట్ బొబ్బిలి రామకష్ణకు పదవి ఇస్తానని హామీ ఇవ్వడంతో దానికోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారా చంద్రమోహన్ తనకు ఐడీసీఎంఎస్ పదవి వస్తుందని ధీమాతో ఉన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను టికెట్ రేసులో ఉన్నప్పటికీ త్యాగం చేశానని అధికార పార్టీ అగ్రనేతలు ఇచ్చిన హామీ మేరకు తనకు పదవి దక్కుతుందని ధీమాతో ఉన్నారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ పదవి గతంలో డీసీసీబీ నిజామాబాద్ కు ఇస్తే కామారెడ్డికి ఐడీసీఎంఎస్ పదవి ఇచ్చే వారు. అయితే జిల్లాల పునర్విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన జిల్లాలో డీసీసీబీలు, ఐడీసీఎంఎస్ ల ఏర్పాటు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా నేతలు ఆ పదవి కోసం పట్టుబడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుగడించిన నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్త మొఖాలు తెరపైకి వచ్చాయి. ఎందుకంటే ఇటీవల ప్రభుత్వం రిజర్వేషన్ ప్రకటించిన విషయం తెల్సిందే. ఇటీవల వరకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అనుచరుడు ముప్ప గంగారెడ్డి రెండు సంవత్సరాల పదవి కాలం ముగిసిన తర్వాత నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఎస్టీకి రిజర్వు అయింది. ఈ నేపథ్యంలో గిరిజనుల కోటాలో కీలక నేతలు పోటీపడుతున్నారు. మాజీ ఎంపీపీ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కేతావత్ యాదగిరి, మాజీ జడ్పీటీసీ కేతావత్ మోహన్, మెంట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, నిజామాబాద్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ సుభాష్ జాదవ్ లు పోటీ పడుతున్నారు. అయితే కేతావత్ యాదగిరి సంబంధిత పోస్టు కోసం ముందు వరుసలో ఉన్నారని పార్టీలో చెబుతున్నారు. పార్టీ కోసం కట్టుబడి ఉండి అహర్నిశలు పని చేసిన తనకే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వస్తుందని ధీమాతో ఉన్నారు.

# సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ ఇంట్లో ఏసీబీ సోదాలు...!

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా: అక్టోబర్ 09**

మహబూబాబాద్ జిల్లా: పౌరసరఫరాల శాఖ పూర్తి అదనపు బాధ్యతల మేనేజర్ వాసంశెట్టి నరసింహారావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేశ్ ఆధ్వర్యంలో మేనేజర్ నరసింహారావు నివాసంతోపాటు, ఆయన సంబంధీకులు, బంధువులు, బినామీల నివాసాల్లో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు చేస్తున్నారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట, హైదరాబాద్ తదితర మొత్తం ఏడు ప్రాంతాల్లోని నరసింహారావుకు చెందిన ఆస్తుల కూపీ లాగుతున్నారు. ఖమ్మంలో నరసింహారావుకు చెందిన రెండు విలాసవంతమైన భవనాల్లో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నరసింహారావుకు చెందిన అక్రమ ఆస్తులను భారీ ఎత్తున గుర్తించినట్లు సమాచారం. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపారు.

# దసరాకు టీజీఎస్ ఆర్టీసీ 7 వేల ప్రత్యేక బస్సులు.. 40శాతం అదనపు ఛార్జీలు

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 09**

హైదరాబాద్, అక్టోబర్ 9: దసరా పండుగ నేపథ్యంలో విద్యా సంస్థలకు సెలవులు రావడంతో ప్రజలు సొంతూళ్ల బాట పట్టారు. దీంతో నగరంలోని బస్టాండ్లలో భారీగా రద్దీ నెలకొంది. జేబీఎస్, ఎంబీబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. దసరాకు ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నేటి(శుక్రవారం) నుంచి 7 వేల స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపనుంది. ప్రత్యేక బస్సుల్లో 40 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేయనున్నారు. కరీంనగర్ జోన్ నుంచి 3,533 స్పెషల్ బస్సులు, హైదరాబాద్ జోన్ నుంచి 2,155 ప్రత్యేక బస్సులు, గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. ఈనెల 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. తిరుగు ప్రయాణ రద్దీ దృష్ట్యా 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎంజీబీఎస్, జేబీఎస్ సహా ప్రధాన ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రయాణికుల కోసం షెడ్స్, తాగునీరు, కుర్చీలు, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. ఎంపిక చేసిన ప్రత్యేక బస్సుల్లో మాత్రమే 1.5 రెట్లు వరకు సవరించిన టికెట్ ధరలు ఉండనున్నాయి. ఇక, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం యథావిధిగా అమలులో ఉండనుంది..



# బోధన్‌లో జోరుగా అక్రమ మద్యం?

అక్రమ విక్రయాలపై ఎక్సైజ్ శాఖ నిఘా ఎక్కడ?

ముడుపుల ఆరోపణలపై విచారణకు డిమాండ్

నిద్రమత్తులో అధికారులు

తనిఖీలు ఎక్కడ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

మామూళ్ల మత్తులో మూడు పువ్వులు ఆరు కాయలుగా

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**










బోధన్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కొన్ని గ్రామాలు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో అనుమతులు లేని వ్యక్తులు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడటంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం ఉన్నప్పటికీ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం, కేసులు నమోదు చేయకపోవడం వెనుక ఏమైనా కారణాలున్నాయా? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది. అక్రమ మద్యం విక్రయదారులకు అధికారుల నుంచి ఏమైనా సహకారం అందుతోందా? ముడుపుల వ్యవహారం ఉందన్న ఆరోపణల్లో వాస్తవమెంత? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.అయితే, ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలకు ఇప్పటివరకు నిర్ధారణ ఉందని చెప్పలేం. సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ఇప్పటివరకు నమోదైన కేసులు, నిర్వహించిన తనిఖీలు, స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపడతారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అనేది వేచి చూడాలి.

# అదనపు కలెక్టర్‌గా రాజాగౌడ్ బాధ్యతల స్వీకరణ..

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా (రెవెన్యూ) రాజాగౌడ్ బాధ్యతలు స్వీకరించారు.

నిజామాబాద్ అదనపు కలెక్టర్?గా రాజాగౌడ్ బాధ్యతల స్వీకరణ..

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్?గా (రెవెన్యూ) రాజాగౌడ్ బాధ్యతలు స్వీకరించారు.

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్?గా (రెవెన్యూ) రాజాగౌడ్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్?కు చేరుకోగా అధికారులు స్వాగతం పలికారు. నిజామాబాద్ అదనపు కలెక్టర్?ను మర్యాదపూర్వకంగా.. అంతకుముందు ఆయన మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్?వో గీత, కలెక్టరేట్ ఏవో బాలరాజు, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టక్?కు శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్?గా కొనసాగిన ఎస్.కిరణ్ కుమార్ పదవీ విరమణ చేయగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్?గా కొనసాగుతున్న రాజాగౌడ్?ను జిల్లాకు బదిలీ చేశారు. కాగా.. అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఇదివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ, బోధన్, ఆర్మూర్?లలో ఆర్డీవోగా విధులు నిర్వర్తించారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com